(సమగ్ర తెలుగు దినపత్రిక)

# ప్రజావేదిక

PRAJA VEDICA TELUGU DAILY




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 2 సంచిక : 241 (కాంప్లిమెంటరీ కాపీ) ఎడిటర్:వెంకన్న 10-04- 2025 పేజీలు : 6

Digital Edition



# కులాలు, మతాల మధ్య చిచ్చు రాజేస్తున్న మోడీ

-రేవంత్ రెడ్డి



**అహ్మదాబాద్ : కులాలు, మతాల మధ్య ప్రధాని మోడీ చిచ్చుపెడుతున్నారని , దేశాన్ని విభజించాలని కమలనాధులు చూస్తున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు దేశమంతా కులగణన చేపట్టాలని డిమాండ్ చేశారు.**



## సన్నాసి ఢిల్లీ పార్టీలను నమ్మితే .. తెలంగాణ బతుకు సున్నా : కెటీఆర్

హైదరాబాద్ : జీఎస్డీపీ, తలసరి వృద్ధి రేటులో తెలంగాణ అట్టడుగున నిలవడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సన్నాసి ఢిల్లీ పార్టీలను నమ్మితే.. తెలంగాణ బతుకు సున్నా అని మరోసారి రుజువుచేసిన సందర్భమిది అని కేటీఆర్ పేర్కొన్నారు. 2లో



## ఈదురు గాలులతో భారీ వర్షాలు.. ఆరెంజ్ అలర్ట్ జారీ

హైదరాబాద్ : రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఇవాళ, రేపు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. 2లో



# సిరిసిల్లలో కేటీఆర్ హనుమాన్ పూజలు

సిరిసిల్ల, : రాజన్న సిరిసిల్ల జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం (తెలంగాణ భవన్)లో నిర్వహించిన హనుమాన్ పూజ కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. హనుమాన్ మాలదారులకు భిక్ష ఏర్పాటు చేసి స్వయంగా కేటీఆర్ వడ్డించారు. మాలాదారులు సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ కు చిత్రపటం అందించారు.



## ఇప్పటికే తెలంగాణలో అడుగుపెట్టాం నిన్ను సాగనంపడమే మిగిలింది : రేవంత్ కు బిజెపి కౌంటర్

హైదరాబాద్ : తెలంగాణలో బిజెపిని అడుగుపెట్టనిచ్చేది లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బిజెపి ఎంపి రఘునందన్ స్పందించారు. ఇప్పటికే తాము తెలంగాణలో అడుగుపెట్టామని, ఇక మిగిలింది తమర్ని సాగనంపడమేనని అన్నారు.. 2లో



## ప్రభాకర్‌రావుకు బిగుస్తున్న ఉచ్చు పాస్‌పోర్ట్ రద్దు

హైదరాబాద్, : తెలంగాణలో తీవ్ర సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు క్లైమాక్స్‌కు చేరుకోనుంది. ఈ కేసులో కీలక నిందితుడు, మాజీ పోలీసుల అధికారి ప్రభాకర్‌రావు పాస్‌పోర్ట్ ను రద్దు చేసింది పాస్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా. ఈ విషయాన్ని హైదరాబాద్ పోలీసులకు తెలిపారు. కీలక నిందితుడి పాస్‌పోర్ట్ రద్దు కావడంతో అమెరికాలో ప్రభాకర్‌రావుకు గ్రీన్‌కార్డు వచ్చే అవకాశం లేదు. 2లో

## రాష్ట్రంలోని అందరి చూపులు కెసిఆర్ వైపే : హరీశ్ రావు



రుద్రారం : రాష్ట్రమంతా కేసీఆర్ వైపు చూస్తోందని,.. ఏడాది కాంగ్రెస్ పాలనలో పాలేవో.. నీళ్ళేవో ప్రజలకు తెలిసిపోయింది అని అన్నారు బిఆర్ఎస్ సీనియర్ నేత , మాజీ మంత్రి హరీశ్ రావు. . ఆనాడు ఎల్ఆర్ఎస్ ఫ్రీ అని చెప్పి.. ఇప్పుడు ముక్కు పిండి డబ్బులు వసూళ్లు చేస్తున్నారని పేర్కొన్నారు. 2లో

## ఐఏఎస్ అధికారి రొనాల్డ్ రాస్‌కు క్యాట్‌లో ఊరట.. తెలంగాణకే కేటాయింపు

విభజన సమయంలో ఏపీకి కేటాయించిన డీవోపీటీ క్యాట్‌ను ఆశ్రయించి పదేళ్లు తెలంగాణలో విధులు నిర్వర్తించిన రొనాల్డ్ రాస్ మరోసారి క్యాట్‌ను ఆశ్రయించడంతో రొనాల్డ్ రాస్‌కు అనుకూలంగా తీర్పు సీనియర్ ఐఏఎస్ అధికారి రొనాల్డ్ రాస్‌కు సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రైబ్యునల్ (క్యాట్)లో ఊరట లభించింది. ఆయన తెలంగాణ రాష్ట్రంలోనే కొనసాగేలా క్యాట్ ఉత్తర్వులు జారీ చేసింది. 2లో

# కులాలు,మతాల మధ్య చిచ్చు రాజేస్తున్న మోడీ : రేవంత్ రెడ్డి

అహ్మదాబాద్ : కులాలు, మతాల మధ్య ప్రధాని మోడీ చిచ్చుపెడుతున్నారని , దేశాన్ని విభజించాలని కమలనాధులు చూస్తున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు దేశమంతా కులగణన చేపట్టాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో కులగణన చేసి రాహుల్ గాంధీ కి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నట్లు తెలిపారు. అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే రైతులకు రుణమాఫీ చేసినట్లు చెప్పారు. మోడీ, బీజేపీ నేతలు గాడ్సే సిద్ధాంతాన్ని ప్రోత్సహిస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు.

అహ్మదాబాద్ లో జరుగుతున్న ఎఐసిసి సమావేశాల రెండో రోజైన నేడు రేవంత్ మాట్లాడుతూ , మోడీ గాంధీ విధానాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారని మండిపడ్డారు. ఎట్టి పరిస్థితుల్లో తెలంగాణ బీజేపీ ని అడుగుపెట్టనివ్వబోనని అన్నారు. గతంలో బ్రిటీష్ వాళ్లను దేశం నుంచి తరిమి కొట్టినట్లే బీజేపీని తరిమి కొట్టాలని.. ఆ రోజులు దగ్గరలోనే ఉన్నాయని చెప్పారు.

దేశంలో కుల గణన చేపట్టిన తొలి రాష్ట్రం తెలంగాణే అని గర్వంగా తెలిపారు. రాష్ట్రంలోని కుల గణనను తాము విజయవంతంగా పూర్తి చేశామని, అదే తరహాలో దేశవ్యాప్తంగా కూడా జనాభా గణనతో పాటు కుల గణన జరగాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ ప్రకారం 21 వేల కోట్ల వ్యవసాయ రుణాలను మాఫీ చేశామని వెల్లడించారు. రైతులపై భారం తగ్గించేందుకు ప్రభుత్వం చేపట్టిన ఈ నిర్ణయం ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు.

పార్లమెంట్‌లో రాహుల్ గాంధీకి మైక్ ఇవ్వకపోవడం దురదృష్టకరమన్నారు. ప్రజల గొంతుక అయిన ప్రతిపక్ష నాయకుడికి మాట్లాడేందుకు కూడా అవకాశం ఇవ్వకపోవడం ప్రజాస్వామ్యానికి హానికరమని విమర్శించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్పారని, కానీ వాస్తవంగా దేశ యువత నిరుద్యోగంతో తల్లడిల్లుతుందని వ్యాఖ్యానించారు. ఆయన పాలనలో దేశానికి అభివృద్ధి కన్నా మోసం ఎక్కువగా జరిగిందని ఆరోపించారు.రాహుల్ గాంధీతో కలిసి గాంధీ పరివారమంతా పనిచేయాలని రేవంత్ పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యం, సమానత్వం, నైతికత కోసం పోరాడే నాయకుడిగా రాహుల్ గాంధీని ఆదరించాలని కోరారు. కాగా మోడీ పరివారాన్ని గాడ్సే పరివారంగా అభివర్ణించి తీవ్ర విమర్శలు చేశారు.తెలంగాణకు స్వాతంత్ర్యం రావడానికి వలభాయ్ పటేల్ పాత్ర ఎంతో గొప్పదని రేవంత్ గుర్తు చేశారు. అయితే, రాష్ట్ర ఏర్పాటు మాత్రం సోనియా గాంధీ ఆశయ ఫలమని తెలిపారు. బ్రిటిష్ వాళ్లు ఎలా దేశ సంపదను లూటీ చేశారో,

అదే బాటలో బీజేపీ నాయకులు కూడా నడుస్తున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దేశ ప్రజల ఆస్తులు ప్రైవేటు కార్పొరేట్‌లకు అప్పగిస్తున్నారని విమర్శించారు. వచ్చే రోజుల్లో దేశం మీద విపరీతంగా పెరుగుతున్న బీజేపీ చెరను తొలగించాలన్న బాధ్యత ప్రతి కార్యకర్త తీసుకోవాలని రేవంత్ పిలుపునిచ్చారు.

# రాష్టంలోని అందరి చూపులు కెసిఆర్ వైపే : హరీశ్ రావు



రుద్రారం : రాష్ట్రమంతా కేసీఆర్ వైపు చూస్తోందని,.. ఏడాది కాంగ్రెస్ పాలనలో పాలేవో.. నీళ్ళేవో ప్రజలకు తెలిసిపోయింది అని అన్నారు బిఆర్ఎస్ సీనియర్ నేత , మాజీ మంత్రి హరీశ్ రావు. . ఆనాడు ఎల్ఆర్ఎస్ ఫ్రీ అని చెప్పి.. ఇప్పుడు ముక్కు పిండి డబ్బులు వసూళ్లు చేస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలకు ఎక్కువ.. చేతలకు తక్కువ అని ఫైర్ అయ్యారు. ఇక, రైతు బంధు, రుణమాఫీ విషయంలో రేవంత్ రెడ్డి చెప్పేవి అన్ని అబద్ధాలే.. అసెంబ్లీలో సీఎం, డిప్యూటీ సీఎం భట్టిలకు రుణమాఫీపై సవాల్ విసిరితే ఉలుకులేదు, పలుకు లేదు అని అన్నారు.

సంగారెడ్డి జిల్లాలోని . పటాన్ చెరు బీఆర్ఎస్ నేత ఆదర్శ్ రెడ్డి పాదయాత్ర ప్రారంభ సందర్భంగా రుద్రారంలో గల గణేష్ గడ్డ ఆలయంలో నేడు నిర్వహించిన పూజా కార్యక్రమంలో హరీశ్ పాల్గొన్నారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేసీఆర్ తెలంగాణను నిలబెడితే రేవంత్ రెడ్డి పడగొట్టారని అన్నారు. దేశ సగటులో జీఎస్టీ తగ్గిందంటే దానికి కారణం రేవంత్ రెడ్డే అంటూ మండిపడ్డారు.. కేసీఆర్ చెట్లు పెడితే%ô%రేవంత్ రెడ్డి నరుకుతా అంటున్నారని ధ్వజమెత్తారు%ô% కేసీఆర్ ది సాగు బాషా అయితే రేవంత్ రెడ్డిది చావు బాషా అని మండిపడ్డారు. బీసీల ధర్నాకు ఢిల్లీలోనే ఉన్న రాహుల్ గాంధీ ధర్నాకు రాలేదంటూ ఢిల్లీలో రేవంత్ ఖేల్ ఖతం అయిందన్నారు%ô.

%హెచ్ సి యు విద్యార్థులపై అక్రమ కేసులు పెట్టిన రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. వర్శిటీలో అడవులు నరికిన రేవంత్ రెడ్డికి మూగ జీవాల ఉసురు తగులుతుంది అని హరీష్ రావు శాపనార్థాలు పెట్టాడు.

## ప్రభాకర్‌రావుకు బిగుస్తున్న ఉచ్చు పాస్‌పోర్ట్ రద్దు

హైదరాబాద్, : తెలంగాణలో తీవ్ర సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు క్లైమాక్స్‌కు చేరుకోనుంది. ఈ కేసులో కీలక నిందితుడు, మాజీ పోలీసుల అధికారి ప్రభాకర్‌రావు పాస్‌పోర్ట్ ను రద్దు చేసింది పాస్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా. ఈ విషయాన్ని హైదరాబాద్ పోలీసులకు తెలిపారు. కీలక నిందితుడి పాస్‌పోర్ట్ రద్దు కావడంతో అమెరికాలో ప్రభాకర్‌రావుకు గ్రీన్‌కార్డు వచ్చే అవకాశం లేదు.

హైదరాబాద్‌కు ప్రభాకర్%ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడు ప్రభాకర్ రావు ను రప్పించేందుకు హైదరాబాద్ పోలీసులు చర్యలు చేపట్టారు. అమెరికా కాన్సులేట్-విదేశీ వ్యవహారాల శాఖ సహకారంతో ఆయన్ని ఇండియాకు రప్పించేందుకు ప్రయత్నాలు తీవ్రతరం చేశారు. పాస్‌పోర్టు రద్దు కావడంతో ఇప్పుడున్న పరిస్థితుల్లో ఆయన ఇండియాకు రావాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ కేసులో ఇప్పటికే రెడ్ కార్నర్ నోటీసులు జారీ అయిన సంగతి విదితమే.

## ఐఏఎస్ అధికారి రొనాల్డ్ రాస్‌కు క్యాట్‌లో ఊరట.. తెలంగాణకే కేటాయింపు

విభజన సమయంలో ఏపీకి కేటాయించిన డీవోపీటీ

క్యాట్‌ను ఆశ్రయించి పదేళ్లు తెలంగాణలో విధులు నిర్వర్తించిన రొనాల్డ్ రాస్

మరోసారి క్యాట్‌ను ఆశ్రయించడంతో రొనాల్డ్ రాస్‌కు అనుకూలంగా తీర్పు

సీనియర్ ఐఏఎస్ అధికారి రొనాల్డ్ రాస్‌కు సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రైబ్యునల్ (క్యాట్)లో ఊరట లభించింది. ఆయన తెలంగాణ రాష్ట్రంలోనే కొనసాగేలా క్యాట్ ఉత్తర్వులు జారీ చేసింది.

విభజన సమయంలో రొనాల్డ్ రాస్‌ను డీవోపీటీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేటాయించింది. క్యాట్‌ను ఆశ్రయించి దాదాపు పదేళ్ల పాటు తెలంగాణలోనే విధులు నిర్వర్తించారు. అయితే, గత ఏడాది డీవోపీటీ తిరిగి కొంతమంది ఐఏఎస్‌లను ఏపీకి కేటాయించింది. డీవోపీటీ ఆదేశాల మేరకు రొనాల్డ్ రాస్ గత ఏడాది ఆంధ్రప్రదేశ్‌లో రిపోర్టు చేశారు.

అయితే, తనను తెలంగాణలోనే కొనసాగించాలంటూ ఆయన మరోసారి క్యాట్‌ను ఆశ్రయించారు. ఈ పిటిషన్‌ను విచారించిన క్యాట్ తెలంగాణలో కొనసాగేలా ఉత్తర్వులు జారీ చేసింది.

క్యాట్‌లో ఏఐఎస్ అధికారి శివశంకర్ కంటెంప్ట్ పిటిషన్

క్యాట్ ఆదేశాలను డీవోపీటీ అమలు చేయడం లేదంటూ ఐఏఎస్ అధికారి శివశంకర్ క్యాట్‌లో పిటిషన్ దాఖలు చేశారు. శివశంకర్‌ను ఏపీకి కేటాయించాలని, నాలుగు వారాల్లో ఉత్తర్వులు జారీ చేయాలని డీవోపీటీని క్యాట్ ఆదేశించింది. డీవోపీటీ ఉత్తర్వులు ఇవ్వకపోవడంతో ఆయన మరోసారి క్యాట్‌ను ఆశ్రయించారు. డీవోపీటీ గడువు కోరడంతో నాలుగు వారాల్లో ఉత్తర్వులు ఇవ్వాలని మరోసారి క్యాట్ ఆదేశించింది.

# ఆదాయ మార్గాలను పెంచండి : ఎఐ సాంకేతికను వినియోగించండి : చంద్రబాబు



వెలగపూడి :రాష్ట్రంలో సంక్షేమం-అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేలా సొంతంగా ఆదాయ మార్గాలు పెంచుకోవలన్నారు ఎపి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. పన్నుల వసూళ్లు పెరిగేలా ఆదాయార్జన శాఖలన్నీ పనిచేయాలని అధికారులను ఆదేశించారు. మరిన్ని ఆదాయ మార్గాలను వెతకడంతో పాటు, ఎక్కడ ఆదాయం తక్కువుగా నమోదవుతుందో దానికి గల కారణాలను వెతికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. పన్నుల చెల్లింపుల దగ్గర నుంచి రశీదులు, నోటీసులు జారీ ప్రక్రియ అంతా ఆన్‌లైన్‌లో జరగాలని చెప్పారు. సచివాలయంలో వివిధ ఆర్థిక శాఖల అధికారులతో నేడు ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మున్సిపల్ శాఖ ఇచ్చిన ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ల ద్వారా రాష్ట్రంలో వెయ్యి మందికి పైగా బిల్డర్లు అసలు రిజిస్టర్ కాలేదని ఏఐ గుర్తించిందన్నారు. అయితే, తప్పనిసరిగా జీఎస్టీ రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికే ప్రభుత్వం ఎటువంటి ఆమోదాలైనా తెలపాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు..పన్ను ఎగవేతదారులను పసిగట్టేందుకు ఏఐని వినియోగించుకోవాలని ఆదేశించారు.. అన్ని ఆదాయార్జన శాఖల్లోనూ ఇదే తరహా ప్రక్రియ అమలు చేసి పకడ్బందీగా పన్ను వసూళ్లు చేయాలన్నారు. టెక్నాలజీని వినియోగించుకోవడం ద్వారా వ్యాపారులకు పన్ను చెల్లింపులు, అనుమతులు వంటివి సులభతరం అవుతున్నాయనే విషయాన్ని వారికి తెలియజేయాలన్నారు.

గత ప్రభుత్వంలా వ్యాపారులను వేధించడం కూటమి ప్రభుత్వ విధానం కాదని.. వారితో సమన్వయం చేసుకుంటూ నిబంధనల ప్రకారం రావాల్సిన పన్నులన్నీ చెల్లించేలా చూడాలని ముఖ్యమంత్రి అన్నారు. పన్నుచెల్లింపుదారులు, జీఎస్టీ పోర్టల్, ఏపీ రాష్ట్ర డేటా సెంటర్, ఏపీసీటీడీ.. ఇలా మొత్తం శాఖల సమాచారాన్ని ఏఐతో అనుసంధానించాలని ముఖ్యమంత్రి చెప్పారు. పన్ను చెల్లింపుదారులకు నోటీసుల జారీకి, గ్రీవెన్స్‌లు స్వీకరించడానికి ఏఐని వినియోగించి ప్రభుత్వ యంత్రాంగంలో మరింత వేగం పెంచవచ్చని సూచించారు.

## సన్నాసి ఢిల్లీ పార్టీలను నమ్మితే .. తెలంగాణ బతుకు సున్నా : కెటిఆర్

హైదరాబాద్ : జీఎస్డీపీ, తలసరి వృద్ధి రేటులో తెలంగాణ అట్టడుగున నిలవడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సన్నాసి ఢిల్లీ పార్టీలను నమ్మితే.. తెలంగాణ బతుకు సున్నా అని మరోసారి రుజువుచేసిన సందర్భమిది అని కేటీఆర్ పేర్కొన్నారు. తెలివి లేని దద్దమ్మను గద్దెనెక్కిస్తారు.. కొట్లాడి తెచ్చుకున్న రాష్ట్రాన్ని ఆగం చేస్తారు.. కోట్లాది మంది జీవితాలతో చెలగాటమాడతారు అని కాంగ్రెస్ పార్టీపై నిప్పులు చెరిగారు. ఈ మేరకు ఎక్స్ ఖాతాలో ఆయన ట్విట్ చేశారు..

కేసీఆర్ వేసిన ఆర్థిక పునాదులను కాంగ్రెస్ సర్కార్ ధ్వంసం చేస్తోందని కేటీఆర్ మండిపడ్డారు. ఆర్థిక వృద్ధిలో అగ్రభాగాన ఉన్న రాష్ట్రాన్ని పాతాళానికి పడేసిన ఈ పాపం క్షమించరానిదన్నారు. టూరిస్టు పార్టీలను నమ్మితే జరిగే విధ్వంసమిదని పేర్కొన్నారు.. విజన్ లేనోళ్ల చేతిలో రాష్ట్రాన్ని పెడితే జరిగే వినాశనమిదని వివరించారు. నాటి పదేళ్ల దార్శనిక పాలనకు.. నేటి దగుల్బాజీ విధానాలకు మధ్య తేడాను నాలుగు కోట్ల సమాజం నిశితంగా గమనిస్తోందని కెటిఆర్ పేర్కొన్నారు..

## ఇప్పటికే తెలంగాణలో అడుగుపెట్టాం :నిన్ను సాగనంపడమే మిగిలింది : రేవంత్ కు బిజెపి కౌంటర్

హైదరాబాద్ : తెలంగాణలో బిజెపిని అడుగుపెట్టనిచ్చేది లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బిజెపి ఎంపి రఘునందన్ స్పందించారు. ఇప్పటికే తాము తెలంగాణలో అడుగుపెట్టామని, ఇక మిగిలింది తమర్ని సాగనంపడమేనని అన్నారు.. హైదరాబాద్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఇప్పటికే ఎనిమిది ఎంపి స్థానాలలో,ఎనిమిది అసెంబ్లీ స్థానాలలో పాగా వేశామన్నారు.. ఎంపి ఎన్నికలలో రేవంత్ స్వంత జిల్లా మహబూబ్ నగర్ సీటును, రేవంత్ ఇన్ ఛార్జిగా వ్యవహరించిన చేవేళ్ల స్థానాన్ని, గతంలో రేవంత్ ప్రాతినిధ్యం వహించిన మల్కాజిగిరి లోక్ సభ సీటు కూడా బిజెపి కైవసం చేసుకుందని గుర్తు చేశారు.. సాక్షాత్తు బిఆర్ఎస్ అధినేత, అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ ను కామారెడ్డిలో సాగనంపింది తామేనని అన్నారు. ఇక తెలంగాణకు కాంగ్రెస్ పార్టీ తరుపున రేవంత్ ఆఖరి ముఖ్యమంత్రిగా మిగిలిపోనున్నారని అన్నారు. వచ్చే ఎన్నికలలో తెలంగాణలో అధికారంలోకి వచ్చేది తామేనని జోస్యం చెప్పారు.

## అమరావతి-హైదరాబాద్ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేకి పచ్చజెండా

ఢిల్లీ: విభజన చట్టం అపరిష్కృత అంశాలపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ క్రమంలో అమరావతి-హైదరాబాద్ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేకి పచ్చజెండా ఊపింది. ఈ మేరకు డీపీఆర్ రూపకల్పనకు చర్యలు ప్రారంభించాలని హోంశాఖను ఆదేశించింది. అదేవిధంగా త్వరలో అమరావతి రింగ్ రోడ్డు ప్రక్రియ ప్రారంభం కానుంది. మరోవైపు తెలంగాణలో ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగానికి అనుమతుల ప్రక్రియ మొదలైంది.

ఏపీలో మరో రిఫైనరీ ఏర్పాటును పరిశీలించాలని పెట్రోలియం శాఖను కేంద్రం ఆదేశించింది. అదేవిధంగా విశాఖ, విజయవాడ, హైదరాబాద్, కర్నూల్ కారిడార్ల ఏర్పాటును రైల్వేశాఖ పరిశీలించనుంది. పలు సమస్యల పరిష్కారానికి పలు శాఖలకు హోంశాఖ ఆదేశాలు జారీ చేసింది.

## ఈదురు గాలులతో భారీ వర్షాలు.. ఆరెంజ్ అలర్ట్ జారీ

హైదరాబాద్ : రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఇవాళ, రేపు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ప్రత్యేకించి జయశంకర్ భూపాలపల్లి, ములుగు, హన్మకొండ, వరంగల్, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, నల్గొండ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉన్నందున ఆ ప్రాంతాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు.అంతేకాకుండా ఉమ్మడి మెదక్, వరంగల్, మహబూబాబాద్, హైదరాబాద్, నల్లగొండ, రంగారెడ్డి, ఖమ్మం జిల్లాల్లోనూ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. ఈ జిల్లాలకు ఇప్పటికే ఎల్లో అలర్ట్‌లు జారీ చేసినట్లు వాతావరణ కేంద్రం తెలిపింది.

## డీఆర్‌ఎఫ్ బృందాలు అప్రమత్తంగా ఉండాలి : ఎవి రంగనాథ్



యువతిని కాపాడిన సిబ్బందిని అభినందించిన హైడ్రా కమిషనర్

హైడ్రా డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని హైడ్రా కమిషనర్ ఎవి రంగనాథ్ సూచించారు. ప్రమాదం ఎప్పుడు, ఎలా సంభవిస్తుందో తెలియని పరిస్థితుల్లో డిఆర్‌ఎఫ్ బృందాల అప్రమత్తతతో కొంతవరకు నష్టాన్ని తగ్గించగలదని ఆయన అన్నారు.

మంగళవారం హుస్సేన్ సాగర్‌లోకి దూకి ఆత్మహత్యకు ప్రయత్నించిన యువతిని రక్షించినందుకు హైడ్రా డిఆర్‌ఎఫ్ సిబ్బంది మార్షల్ ఫక్రుద్దీన్, డిఆర్‌ఎఫ్ సహాయక సిబ్బంది ఎ. రమేష్, ఎన్. శ్రీనివాస్, ఎండి ఇమాముద్దీన్, కె. కార్తీక్ కుమార్‌లను కమిషనర్ ఎవి రంగనాథ్ అభినందించారు.

సాగర్‌లోకి దిగడానికి కూడా వీలుకాని ప్రదేశంలో ఆ యువతిని తాళ్ల సహాయంతో సురక్షితంగా రక్షించారని రంగనాథ్ పేర్కొన్నారు. గురువారం కురిసిన భారీ వర్షం కురవగా.. అకస్మాత్తుగా సంభవించిన వరదల కారణంగా మూసీ నదిలో చిక్కుకున్న ఇద్దరు వ్యక్తులను రక్షించిన డీఆర్‌ఎఫ్ సిబ్బందిని కమిషనర్ అభినందించారు.

## స్కావెంజర్ లాల్బీ కి ఆర్థిక సహాయం



నేలకొండపల్లి ఏప్రిల్ 9 ప్రజా వేదిక ప్రతినిధి

సింగారెడ్డిపాలెం ప్రాధమిక పాఠశాల లో స్కావెంజర్ గా పని చేస్తున్న లాల్బీ ఇటీవల రోడ్డు ప్రమాదం కు గురైంది. ఈ మేరకు టీపీటీఎఫ్ కమిటి ఆధ్వర్యంలో బుధవారం ఆర్థిక సహాయం అందించారు. స్థానిక పాఠశాలలో కమిటి ప్రతినిధులు బాధితురాలి కుటుంబ సభ్యులకు రూ.15,500 నగదు ను మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు చేతుల మీదుగా అందించారు. ఆమె త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి టి.వెంగళరావు, మండల ప్రధాన కార్యదర్శి రామారావు, గోవిందరావు, భాగ్యలక్ష్మి, చీనా, నాగేశ్వరరావు, వీరబాబు, సుజాత, పాఠశాల ఇంచార్జీ ప్రధానోపాధ్యాయురాలు ఫణికుమారి తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ వర్కర్స్ సమ్మె నోటీసు అందజేత 19 నుంచి నిరవధిక సమ్మె చేపడుతున్నాం.



నేలకొండపల్లి ఏప్రిల్ 9 ప్రజావేదిక ప్రతినిధి:

పంచాయతీ వర్కర్స్ ఎంపీడీఓ యం.యర్రయ్య కు బుధవారం సమ్మె నోటీసు ను అందించారు. ఈ సందర్భంగా పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు రహిముతుల్లా మాట్లాడారు.... ప్రభుత్వం పంచాయతీ వర్కర్స్ పట్ల నిర్లక్ష్యం వహిస్తుందని ఆరోపించారు. పెండింగ్ లో ఉన్న వేతనాలు ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారని అగ్రహాం వ్యక్తం చేశారు. తమ సమస్యల పట్ల ప్రభుత్వం తీరు మారకుంటే ఈ నెల 19 నుంచి నిరవధిక సమ్మె చేపడుతున్నట్లు హెచ్చరించారు. మల్టీఫర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కనీసం వేతనాలు రూ.18, వేలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీటు జిల్లా నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు, పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు వాచేపల్లి అనిత, నాగరాజు, షేక్ సైదులు, వీరబాబు, పి.బాబు చంద్రయ్య శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## యాదవులు రాజకీయంగా, సామాజికంగా ఎదగాలి



నేలకొండపల్లి ఏప్రిల్ 9 ప్రజావేదిక ప్రతినిధి :

యాదవులు, రాజకీయంగా, సామాజికంగా ఎదగాలని తెలంగాణ యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షుడు ఐలేష్ యాదవ్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు...రాష్ట్రంలో అత్యధికంగా జనాభా ఉన్నప్పటీకీ అనుకున్న స్థాయిలో అభివృద్ధి కాలేకపోతున్నారని అన్నారు. రాజకీయంగా, సామాజికంగా వెనకబడి ఉన్నారని అన్నారు. గల్లీ నుంచి ఢిల్లీ వరకు..వార్డు నుంచి సీఎం వరకు యాదవులు ఎదగాలని అందుకు క్షేత్ర స్థాయి నుంచి ఉద్యమాలు చేపట్టాలని సూచించారు. 50 ఏళ్లు నిండిన ప్రతీ యాదవ్ కు రూ.3 వేల పెన్షన్. ప్రమాదవశాత్తు చనిపోతే రూ.10 లక్షలను ఎక్స్ గ్రేషియా ను ఇవ్వాలని డిమాండ్ చేశారు. గొర్రెలు మేపటానికి ప్రభుత్వ భూములను కేటాయించాలని కోరారు. అనంతరం నేలకొండపల్లి కి చెందిన మెగరపు రోశయ్య ను సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ నియామకపు పత్రం ను అందించారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు లిక్కి హనుమంతరావు, చెన్నబోయిన మల్లయ్య యాదవ్, మారుతి శ్రీను, తెల్లగొర్ల లింగస్వామి, రమేష్ యాదవ్, వెంకయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆడ పిల్ల పుట్టటం వరం జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి రవిబాబు.



నేలకొండపల్లి ఏప్రిల్ 9 ప్రజావేదిక ప్రతినిధి

ఆడ పిల్ల పుట్టటం వరంలాంటిదని జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి, మండల స్పెషల్ ఆఫీసర్ కె.రవిబాబు పేర్కొన్నారు. మండలం లోని సుర్దేపల్లి లో ఆడ పిల్ల పుట్టిన ఇంటికి బుధవారం వెళ్లి చిన్నారి ని. ఆశ్వీరదించారు. పండుగ వాతావారణం మధ్యలో తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... ఆడ పిల్ల పుట్టిన దగ్గర నుంచి వారికి సరైనా అవగాహన కల్పిస్తే... అన్ని రంగాలలో ముందు వరసలో ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ యం.యర్రయ్య, ఐసీడీఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యమూర్తికి అప్పల నరసింహపురంలో ఘనంగా సన్మానం.

నేలకొండపల్లి ఏప్రిల్ 9 ప్రజావేదిక ప్రతినిధి

ఖమ్మంజిల్లా నేలకొండపల్లి మండలం కొత్తకొత్తూరు గ్రామానికి చెందిన అపర మేధావి డాక్టర్ గుగ్గిళ్ళ దివ్యమూర్తికి ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం అప్పల నరసింహపురం గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఆ పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానించింది. డాక్టర్ దివ్య మూర్తి ప్రతిభను చూసి ఈ సన్మానం చేసినట్టు పాఠశాల సిబ్బంది తెలిపారు. ఈ సన్మానం జరగడం తనకు సంతోషంగా ఉందని డాక్టర్ దివ్యమూర్తి తెలియజేశారు. ఇప్పటివరకు తనకు 96చోట్ల సన్మానాలు జరిగాయని డాక్టర్ దివ్యమూర్తి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భవాని, తోటి ఉపాధ్యాయులు కిషన్, గ్రామవాసి అయినాల సుధాకర్, గ్రామ మాజీ సర్పంచ్ గురవయ్య, సూరేపల్లి ముత్తయ్య,



శ్రీకాంత్, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# యువత మాదక ద్రవ్యాలకు బానిస కావొద్దు

ప్రిన్సిపాల్ డాక్టర్ఆలేటి పరంజ్యోతి

మాదక ద్రవ్యాల నిర్మూలన పోస్టర్ ఆవిష్కరణ

నేలకొండపల్లి ఏప్రిల్ 9 ప్రజావేదిక ప్రతినిధి

యువత మాదక ద్రవ్యాలకు బానిస కావొద్దని నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి పేర్కొన్నారు. బుధవారం స్థానిక కళాశాలలో అధ్యాపకులతో కలిసి మాదక ద్రవ్యాల నిర్మూలనకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులకు మాదకద్రవ్యాల వ్యతిరేక కార్యకలాపాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మరియు యాంటీ డ్రగ్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్. శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి



వెంకటేశ్వర రెడ్డి , కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తుడుం దెబ్బ ఆధ్వర్యంలో దమ్మపేటలో పోరాటయోధుడు రాంజీ గోండ్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి

అశ్వరావుపేట ( మార్చి 9 ) ప్రజా వేదిక ప్రతినిధిభద్రాద్రి కొత్తగూడెం జిల్లా,

అశ్వరావుపేట నియోజకవర్గం, దమ్మపేట లో పోరాటయోదులు రాంజీ గౌండ్ వర్ధంతి సందర్భంగా తుడుం దెబ్బ ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళిలు అర్పించడం జరిగినది,నాయకులు తంబళ్ల రవి మాట్లాడుతూ పోరాటయోధుడు రాంజీ గోండ్ నాయకత్వంలో తిరుగుబాటు ఉదృతమైందనీ,తిరుగుబాటులో కీలక ఘట్టం 1860 మార్చి ఏప్రిల్లో జరిగింది,సిర్పూర్,ఆసిఫాబాద్,ఊట్నూర్,చెన్నూర్,లక్షెటిపేట్ వంటి ఏజెన్సీ ప్రాంతాలు బ్రిటిష్ వారి దౌర్జన్యంతో అల్లకల్లోలంగా మారాయి,రాంజీ గోండు నాయకత్వంలో 1000కి పైగా గోండ్ ఆదివాసులు,విల్లంబులు,కోడవళ్ళు,తల్వార్ ధరించి సాయుధ పోరాటానికి జంగ్ సైరన్ మోగించారు,ఆదివాసీలు,రొహిల్లలు కలిసి నిర్మల్ సమీపంలో కొండలను కేంద్రంగా చేసుకొని పోరాటం చేశారు,బ్రిటిష్ పాలకులను గడగడలాడించారు,ఆ కాలంలో పోరాటం చేస్తున్న ఆదివాసీలను నిర్ధాక్షిణ్యంగా కాల్చి చంపారు,బ్రిటిష్ సైన్యంతో సాగిన సాయుధ పోరులో ఆదివాసులు వీరమరణం పొందారు,రాంజీగోండుతో సహా వెయ్యి మందిని పట్టుకొని నిర్మల్ నడిబొడ్డున ఉన్న ఊడల "మర్రి చెట్టుకు 1860 ఏప్రిల్ 9న" ఉరితీశారు,దేశంలో,తెలంగాణలో ఆదివాసీలు అస్తిత్వపు అంచులలో కొట్టుమిట్టాడుతున్నారు,పాలకులు రిజర్వు ఫారెస్ట్,టైగర్ జోన్,సింగరేణి ఓపెన్ కాస్ట్,యురేనియం నిక్షేపాలు,హరితహారం,పేరుతో ఉమ్మడి ఆదిలాబాద్,వరంగల్, ఖమ్మం జిల్లాల్లో ఆదివాసీలను గోతిలో పాతి పెడుతున్నారు,ఏజెన్సీ అరణ్యంలో ఉన్న సహజ సంపద,ఖనిజ వనరులను బహుళజాతి కంపెనీలకు దొడ్డిదారిలో



ఇష్టారాజ్యంగా,చట్టవిరుద్ధంగా దోచి పెడుతున్నారు,ఆదివాసులను నిలువుగా నిర్వాసితులను చేస్తున్నారు,ఆదివాసులకు 100శాతం ఉద్యోగాలు అవకాశాలు కల్పంచే జీఓ 3 రద్దు చేసి ఆదివాసీల కడుపు కొట్టారు,1/70, పేసా,2006లో అటవీ హక్కుల చట్టం ఇతర ఏజెన్సీ చట్టాలను ఉల్లంఘించి విచ్చలవిడిగా గిరిజనేతరులు ఏజెన్సీలోకి వలసలు వచ్చి ఆదివాసిల భూములు కబ్జా చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం,వడ్డీ వ్యాపారం చేస్తున్నారు,నోరులేని నిరక్షరాస్యులైన అమాయకపు ఆదివాసీల వేదన అరణ్య రోదనగా మారింది,మౌలిక వసతులు విద్య,వైద్యం లేక ఇబ్బందులతో సతమతమవుతున్నారు,స్వయం పాలన కోసం జల్ జంగల్ జమీన్ల కోసం బ్రిటిష్ సామ్రాజ్యవాదులపై నిజాం నవాబులపైన విప్లవ సాయుధ పోరాటం చేసి వీరమరణం పొందిన మర్సికోల రాంజీ గోండ్ నేటి ఆదివాసి యువతరానికి ఆదర్శం,ఆదివాసీ ఆత్మగౌరవ పోరాటాలను మరింత పదునెక్కిందాం,అదే రాంజీగోండ్ త్యాగానికి మనం అర్పించే ఘన నివాళి అవుతుందనీ అన్నారు.ఈ కార్యక్రమంలో బండారి నారాయణ,తంబళ్ల రవి,వాసం పోలయ్య, కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

## -పిఏసిఎస్ చైర్మన్ బుర్రా వెంకటేశ్వర్లు

అనంతగిరి ఏప్రిల్ 9 ప్రజా వేదిక ప్రతినిధి

తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని పిఏసిఎస్ చైర్మన్ బుర్రావెంకటేశ్వర్లు అన్నారు అనంతగిరి మండల పరిధిలోని వాయిలసింగవరం గ్రామంలో పిఏసిఎస్ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సంధర్భంగా ఆయన మాట్లాడుతూ సన్నరకాలైన హెచ్ఎంటివడ్లను ఎండబెట్టి తూరుపాల పోసి నాణ్యమైన మద్దతు ధర 1 క్వింటాకు 2320 రూపాయలను పొందాలని అన్నారు అలాగే ప్రభుత్వం నుండి 1 క్వింటాకు రూ 500 రూపాయలు బోనస్ పొందాలని సూచించారు అలాగే మధ్య దళారులను ఆశ్రయించవద్దని ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఉపయోగించుకోవాలని సూచించారు చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని ఆయన అన్నారు అలాగే కొనుగోలు చేసిన ధాన్యానికి 48 గంటలలో డబ్బులు పడేవిధంగా చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు ఈకార్యక్రమంలో సిఈవో కొల్లు ప్రభాకర్ రావు మాజీ యంపీపీ చుండూరు వెంకటేశ్వర్లు వ్యవసాయ విస్తరణ అధికారి అన్వేష్ సెంటర్ ఇన్చార్జి మోతుకూరి రాజారావు డైరెక్టర్లు వీరబోయిన వెంకటేశ్వర్లు నేరెళ్ళ సైదులు రైతులు కొల్లు సుబ్బారావు చుండూరు మురళి బుర్రా నాగమల్లేశ్వరరావు బుర్రా



పెద్ద గొల్ల వెంకన్న మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గద్దె రామారావు మండల బిసి సెల్ కార్యదర్శి వీరబోయిన నాగరాజు కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కంటు వేణుమల్లెబోయిన గంగరాజు నాగశేషు నాగేశ్వరరావు ముత్తేష్ తదితరులు పాల్గొన్నారు

## ఎస్సై అంతిరెడ్డి ఇంట్లో ఏసీబీ సోదాలు.



సూర్యాపేట ఏప్రిల్ 9 ప్రజావేదిక బ్యూరో

సూర్యాపేట జిల్లాలో 10, వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కాడు చింతల పాలెం ఎస్సై అంతిరెడ్డి, రేషన్ బియ్యం అక్రమ రవాణపై గతేడాది అక్టోబర్ 23న నమోదైన కేసులో స్టేషన్ బెయిల్ ఇవ్వాలంటే సూర్యాపేట జిల్లా చింతలపాలెం ఎస్ఐ అంతిరెడ్డి రూ.15 వేలు లంచం డిమాండ్ చేసి.. రూ.10 వేలకు ఒప్పందానికి వచ్చారు.

ఈ కేసులో నిందితులుగా ఉన్న వ్యక్తులు నల్లగొండలో ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశారు. వారి సూచన మేరకు మంగళ వారం, సాయంత్రం రూ.10 వేల నగదు ఇస్తుండగా తీసుకుంటున్న ఎస్ఐ అంతిరెడ్డిని ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఏసీబీ అధికారులు ప్రస్తుతం ఎస్సై అంతిరెడ్డి, ఇంట్లో సోదాలు నిర్వహిస్తున్నారు.

# జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం నిర్వహించిన. తుంబూరు దయాకర్ రెడ్డి,





ఖమ్మం ఏప్రిల్ 9 ప్రజావేదిక బ్యూరో :

భారతదేశపు స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీ గారు చూపిన అహింసా మార్గం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి రాజ్యాంగ నిర్మాణంలో చేసిన విశేష కృషి మరియు మన రాజ్యాంగం అందించిన సమానత్వం న్యాయం వంటి విలువలను గౌరవించేందుకు భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అనే కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రారంభించిందని. రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, క్యాంప్ కార్యాలయ ఇన్చార్జి దయాకర్ రెడ్డి, తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా మహాత్మా గాంధీ గారి శాంతి సందేశం, అంబేద్కర్ గారి సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం మరియు మన రాజ్యాంగంలోని విలువలను ప్రజలకు చేరవేయడం కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్యంగా భావించాలన్నారు. జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం దేశవ్యాప్తంగా పాదయాత్రలు, గ్రామ స్థాయి బ్లాక్ స్థాయి జిల్లాస్థాయి రాష్ట్రస్థాయిలో ర్యాలీల ద్వారా కొనసాగించి ప్రజలకు అవగాహన కల్పించడం కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమన్నారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో కొన్ని శక్తులు మన రాజ్యాంగాన్ని స్వాతంత్ర్య సమరయోధులను అవమానిస్తున్నాయని అలాంటి పరిస్థితుల్లో మనందరం ఐక్యంగా నిలిచి ఈ ఉద్యమంలో పాలుపంచుకొని రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలన్నారు. జై బాపు జై భీమ్ జై సమ్ విధాన్ ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. మన రాజ్యాంగాన్ని మన విలువలను రక్షించేందుకు ప్రతి ఒక్కరి సహకారం అవసరముందని, ఈ సందర్భంగా తెలియజేసి ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సంబంధిత సభ్యులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కూసుమంచి క్యాంప్ కార్యాలయం నుండి కూసుమంచి మండల కేంద్ర కుడలిలో గల డాక్టర్ బి. ఆర్ అంబెద్కర్ గారి, మరియు దివంగత ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ గారి విగ్రహాలకు పులామాల వేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు పువాళ్ళ దుర్గాప్రసాద్, ఓబిసి చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాట్టే గురవయ్య గారు, టీపీసీసీ స్పోక్స్ పర్సన్ కొరివి వెంకటరత్నం, మొహమ్మద్ హాఫీజ్ ఉద్దీన్,భూక్యా.సురేష్ నాయక్,జొన్నలగడ్డ రవికుమార్, మాదాసు ఉపేంద్ర రావు, కంచర్ల జీవన్ రెడ్డి, బెల్లంకొండ శరత్, వడిత్య సెత్రం నాయక్, కేశవ రెడ్డి, బారి వీరభద్రం, వడిత్య కుమార్, గుండా భూపాల్ రెడ్డి, బండారుపల్లి శ్రీనివాసరావు, పేంద్ర అంజయ్య, రమేష్ రెడ్డి, నాయకులు, పత్రిక మిత్రులు, యూత్ విభాగం పాల్గొన్నారు.

## ఆడపిల్లలు ఇంటికి వెలుగునిచ్చే మని దీపాలు



మండల స్పెషల్ ఆఫీసర్ దానసరి పుల్లయ్య

తిరుమలాయపాలెం

ఏప్రిల్ 9 ( ప్రజా వేదిక న్యూస్)

ఆడపిల్లలే ఇంటికి మని దీపాలు ప్రస్తుత ఆధునిక యుగంలో అన్ని రంగాలలో పురుషులకు సమానంగా పోటీపడుతూ దూసుకెళ్తున్న మహిళలు ఏ రంగంలో తక్కువ కాదు అని నిరూపిస్తున్నారు. కుటుంబ వ్యవస్థలో, సమాజం అత్యాధునిక అభివృద్ధి పదంలో కొనసాగటానికి ప్రధాన భూమిక మహిళలదే అని డి ఏ ఓ ధనసరి పుల్లయ్య అన్నారు. వివరాల్లోకి వెళితే మండలంలోని బచ్చోడు గ్రామంలో బేటి బచావో బేటి పడావో (మా ఇంటి మణిదీపం) కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో బుర్ర నవీన్ అశ్విని దంపతులకు ఇటీవల పండంటి ఆడపిల్ల జన్మించింది ఈ సందర్భంగా ప్రోత్సాహకంగా మా ఇంటి మని దీపం కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో నేటి సమాజంలో మహిళల పాత్రను వివరిస్తూ మహిళ అన్ని రంగాలలో రాణించడమే కాక ఒక తల్లిగా, చెల్లిగా, భార్యగా కుటుంబ, సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర అమోఘమని ఆరోగ్యకరమైన సమాజ అభివృద్ధికి పునాది మహిళలే అని అన్నారు. స్త్రీలను గౌరవిస్తూ స వివక్ష లేకుండా అన్ని రంగాల్లో మహిళలను బాల్యం నుండే ప్రోత్సహించి దేశ అభ్యున్నతికి అందరూ కృషి చేయాలని, నేటి సమాజంలో తెలియజేశారు ఈ కార్యక్రమంలో డి ఏ ఓ ధనసరి పుల్లయ్య ఎంపీడీవో షేక్ సిలర్ సాహెబ్ ఏవో నారెడ్డి సీతారాం రెడ్డి ఎ సిడిపిఓ ఉదయశ్రీ తదితరులు పాల్గొన్నారు.